www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 20 డిసెంబర్ 2022

5



నేడు సిఐటియు ముమ్మిడివరం మహాసభ

ప్రజాశక్తి - ముమ్మిడివరం

సిఐటియు ముమ్మిడివరం మండల మహాసభ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ వద్ద మంగళవారం మధ్యాహ్నం రెండు గంటలకు జరుగుతుందని సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గాప్రసాద్ తెలిపారు. ముమ్మిడివరంలో ఉన్న సిఐటియు అనుబంధ సంఘాలు ముఖ్య నాయకత్వం అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. మండల మహాసభలో మూడు సంవత్సరాల్లో సిఐటియు జరిపిన పోరాటాలు, విజయాలపై నివేదిక, మరో మూడు సంవత్సరాలకు కర్తవ్యాలపై చర్చించి నిర్ణయం తీసుకుంటారన్నారు. అంగన్‌వాడీలు, ఆశాలు, మిడ్డేమీల్స్ కార్మికులు, స్కూల్ ఆయాలు, కొబ్బరి ఒలుపు, దింపు భవన నిర్మాణ కార్మికులు, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, జట్టు కార్మికులు ఆటోకార్మికులు వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులందరూ మహాసభకు హాజరవ్వాలని తెలిపారు.

గుల్లవుతున్న లంకలు

అక్రమంగా మట్టి తవ్వకాలు
రాత్రివేళల్లో యథేచ్ఛగా తరలింపు
పట్టనట్టు వ్యవహరిస్తున్న అధికారులు

ప్రజాశక్తి - మామిడికుదురు

లంకలను అక్రమార్కులు గుల్ల చేస్తున్నారు. గుట్టు చప్పుడు కాకుండా రాత్రి వేళల్లో అక్రమంగా మట్టితవ్వకాలను నిర్వహిస్తున్నారు. ఈ మట్టిని ఇటుక బట్టీలకు తరలించేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. నదీ తీర ప్రాంత మట్టి ఇటుక నాణ్యత కలిగిన ముడి సరుకు. ఇది పెదపట్నం లంకలో లభ్యం కావడంతో అక్రమార్కుల కన్ను ఆ ప్రాంతంపై పడింది. వైనతేయ నదీ తీరాన్ని ఆనుకుని ఉన్న పెరుగులంక భూముల్లో, డీ ఫారం పట్టా భూముల్లో మట్టి అక్రమ రవాణా 15 రోజుల నుంచి రాత్రి సమయంలో యథేచ్ఛగా సాగుతోంది. లంకమట్టితో తయారైన ఇటుకకు గిరాకీ ఎక్కువ. ఇటీవల నిర్మాణాలు పెరగడంతో ఇటుకకు గిరాకీ తగిలింది. దీంతో ఈ ప్రాంతంలో ఇటుక బట్టీలు ప్రారంభమయ్యాయి. కొంత మంది మట్టిని అక్రమంగా తవ్వుకుని తరలించేస్తున్నారు. ఎక్కడ చూసిన పెద్ద కొండల్లా మట్టి నిల్వలు కనిపిస్తున్నాయి. రాజకీయ నాయకులు, అధికారుల అండదండలతో మట్టి అక్రమ వ్యాపారం మూడు లారీలు, ఆరు ట్రాక్టర్లుగా సాగుతోంది. అధికారులు కూడా పట్టనట్టు వ్యవహరించడంతో ఈ ఆరోపణలకు బలం చేకూర్చుతోంది. అర్ధరాత్రి సమయంలో ట్రాక్టర్లలో మట్టిని తరలిస్తున్నారని, మితిమీరిన శబ్ద కాలుష్యంతో నిద్ర కూడా కరువైందని స్థానిక వాపోతున్నారు. అక్రమ తవ్వకాల వల్ల సమీపంలోని జిరాయితీ రైతులు, డిఫారం రైతులు తమ పొలాలకు నష్టం వాటిల్లుతుందని వాపోతున్నారు. గతంలో అక్రమ తవ్వకాలపై రాజోలు కోర్టులో పిటేషన్ చేయగా రెండు నెలల నుంచి అక్రమ రవాణా నిలిచిపోయింది. ఇప్పుడు మళ్లీ తయారైందని తెలిపారు. ఇష్టారాజ్యంగా చేపడుతున్న మట్టి తవ్వకాలతో నష్టం ఏర్పడుతున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడంలో అంతర్యమేమిటిని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. దీనిపై జిల్లా ఉన్నతాధికారులు దష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.



మట్టి తవ్వకాలకు ఉపయోగిస్తున్నయంత్రం



స్పందనలో అర్జీదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షుశుక్లా

స్పందన అర్జీలపై ప్రత్యేక దృష్టి

కలెక్టర్ హిమాన్షుశుక్లా

ప్రజాశక్తి - అమలాపురం

స్పందనలో ప్రజల నుంచి వచ్చే అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ హిమాన్షుశుక్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ స్పందన హాల్లో సోమవారం జిల్లా స్థాయి స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబులతో కలిసి ఆయన అర్జీలను స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రజల నుంచి వచ్చిన విజ్ఞాపనలను స్వీకరించి ఆయా శాఖల ద్వారా నిర్ణీత గడువులో పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 160 అర్జీలను స్వీకరించారు. వివిధ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, పేదలందరికీ ఇళ్లు కింద ఇళ్ల మంజూరు, రెవెన్యూ సేవలు, సర్వే, సామాజిక భద్రత పింఛను మంజూరు తదితర సమస్యలపై అర్జీలు వచ్చాయన్నారు. ప్రతి అర్జీని నిశితంగా పరిశీలించి నిబంధనల ప్రకారం తగు పరిష్కార మార్గాలు నిర్దేశిత గడువు లోపల చూపుతూ అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కరించాలన్నారు. జిల్లాస్థాయి అధికారులు తమ క్షేత్రస్థాయి పర్యటనలో సచివాలయాలను సందర్శించాలన్నారు. సచివాలయం సిబ్బందికి అవగాహన పెంచడంతోపాటు సచివాలయ పనితీరు మెరుగుపరచాలన్నారు. డిఆర్ఓ సిహెచ్.సత్తిబాబు మాట్లాడుతూ కోర్టు కేసుల పరిష్కారానికి సంబంధించి ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. ప్రత్యేకంగా దృష్టిసారించి గడువులోపు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ పద్మశ్రీరాణి, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈలు చంటిబాబు, కృష్ణారెడ్డి, పశుసంవర్ధక శాఖ జెడి ఎ.జైపాల్, జిల్లా నీటి యజమాన్య సంస్థ పథక సంచాలకులు ఎస్.మధుసూదన్ పాల్గొన్నారు.



మహాసభలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వరరావు

పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం

ప్రజాశక్తి - మామిడికుదురు

పోరాటాలతోనే సమస్యలు పరిష్కారమవుతాయని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జ్యోతిబసు అన్నారు. మామిడికుదురు మండల విద్యావనరుల కేంద్రంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు ఎవి.శ్యామలావతి అధ్యక్షతన శనివారం మండల మహా సభ జరిగింది. తొలుత యుటిఎఫ్ ఉద్యమ రథసారథుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, జ్యోతిబసు మాట్లాడారు. ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాడే సంఘం యుటిఎఫ్ మాత్రమే నన్నారు. సమస్యపైనే కాకుండా సామాజిక బాధ్యతగా పలు సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తుందని అన్నారు. అనంతరం కె.సురేష్‌కుమార్ పర్యవేక్షణలో నూతన కౌన్సిల్ ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పి.వెంకటేశ్వరరావు, కార్యదర్శి సిహెచ్.కేశవరావు, ఆడిట్ కమిటీ శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి బి.పెద్దిరాజు, రాజోలు, పి.గన్నవరం, అల్లవరం, అమలాపురం రూరల్ మండలాల నుండి ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో లబ్ధి : మంత్రి పినిపే

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

వైసిపి హయాంలో ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరుతుందని మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. వానపల్లిపాలెంలో సోమవారం నిర్వహించిన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి విశ్వరూప్, ఆయన తనయుడు డాక్టర్ శ్రీకాంత్, అధికారులు పాల్గొన్నారు. ఇంటింటా పర్యటించి ప్రభుత్వ పథకాలను వివరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటికి లబ్ధి చేకూరుస్తున్న సిఎం జగన్‌ను ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో అమలాపురం మున్సిపల్ చైర్మన్ రెడ్డి అనంతలక్ష్మి, ఎంపిపిలు కుడుపూడి భాగ్యలక్ష్మి, ఇళ్ల శేషారావు, వైస్ ఎంపిపి సాదే శ్రీనివాసరావు, జడ్‌పిటిసి సభ్యులు గెడ్డం సంపదరావు, పందిరి శ్రీహరి, వైసిపి మండల అధ్యక్షుడు బద్రి బాబ్జి, కార్యదర్శి పినిపే జయరాజు, పార్టీ రాష్ట్ర నాయకులు దంగేటి రాంబాబు, చెల్లుబోయిన శ్రీనివాసరావు, సర్పంచ్‌ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, ఎంపిటిసిల సమాఖ్య మండల అధ్యక్షుడు పెట్టా అప్పారావు, సర్పం చ్‌లు, ఎంపిటిసి సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.



ప్రభుత్వపథకాలను వివరిస్తున్న మంత్రి పినిపే, శ్రీకాంత్ తదితరులు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి - ఐ.పోలవరం

రాష్ట్రంలో అర్హులందరికీ సిఎం జగన్ సంక్షేమ పథకాలను అందిస్తున్నారని ఎంఎల్‌ఎ పొన్నాడ వెంకటసతీష్‌కుమార్ అన్నారు. సోమవారం టి.కొత్తపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న హనుమాన్ సెంటర్ వద్ద గడప గడపకూ మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రోడ్లు నిర్మించాలని, బస్సు సౌకర్యం కల్పించాలని పలువురు ఆయన్ని కోరారు. తొలుత ఆయన రూ.1.32 కోట్లతో నిర్మించిన వాటర్ ట్యాంకును ప్రారంభించారు. ట్యాంక్ నిర్మాణానికి స్థలానిచ్చిన దాత వేగిరాజు రాంబాబును ఎంఎల్‌ఎ శాలువాకప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మోర్త రాణి, మిరియం జ్యోతి, జడ్‌పిటిసి సభ్యులు ముదునూరి సతీష్‌రాజు, వైసిపి మండల అధ్యక్షులు పిన్నమ రాజువెంకటపతిరాజు, వైస్ ఎంపిపి పిన్నమరాజు సత్యనారాయణరాజు, తోట మాణిక్యాలరావు, ముమ్మిడి వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విత్తనాల శ్రీనివాసరావు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వెంకమ్మచెరువులో అగ్ని ప్రమాదం

ప్రజాశక్తి - కాట్రేనికోన

కాట్రేనికోన శివారు వెంకమ్మ చెరువు గ్రామంలో సోమవారం అగ్ని ప్రమాదం సంభవించింది. గ్రామానికి చెందిన వాకపల్లి నాగేశ్వరరావు, అతని చిన్న కుమారుడు వాకపల్లి రమేష్ తాటాకింట్లో నివాసం ఉంటున్నారు. సోమవారం ఉదయం టి పెట్టుకోవడానికి గ్యాస్ వెలిగించగా ఒక్కసారిగా మంటలు వ్యాపించి తాటాకిల్లు కాలిపోయింది. స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చి మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. అప్పటికే ఇంటో సామగ్రి కాలిబూడిదయ్యాయి. సత్యవతి, విఆర్‌ఒ కళ్యాణ్‌సింగ్ ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు నమోదు చేసుకున్నారు.



దగ్ధమైన తాటాకిల్లు



జగదీశ్వరి ని సత్కరిస్తున్న బుల్లియ్య తదితరులు

జగదీశ్వరికి సత్కారం

ప్రజాశక్తి - అంబాజీపేట

టిడిపి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలిగా నియమితులైన మాజీ ఎంఎల్‌ఎ చిల్లా జగదీశ్వరిని సోమవారం పిగన్నవరం నియోజకవర్గం ఎన్‌టిఆర్ యువసేన అధ్యక్షులు వక్కలంక బుల్లియ్య ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. జగదీశ్వరి ఎంపికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, మాజీ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప, యనమల రామకృష్ణుడులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పురుషోత్తం, కౌన్సిలర్ బి.వెంకటేశ్వరరావు, ఆర్.లోవరాజు, కెవివి.సత్యనారా యణ, వై.తుక్కియ్య, సిహెచ్.పల్లంరాజు, యు.పరంజ్యోతి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

ఎపి ఆన్‌లైన్ కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - ఆలమూరు

చెముడులంక జాతీయ రహదారి పక్కన దొండపాటి స్వామితాత షాపింగ్ కాంప్లెక్స్‌లో స్థానిక వైసిపి నేత రాయుడు వెంకటేష్ ఏర్పాటు చేసిన ఎపి ఆన్‌లైన్ సర్వీస్ సెంటర్‌ను ఆ పార్టీ మండల కన్వీనర్, సర్పంచ్ తమ్మన శ్రీనివాస్ సోమవారం ప్రారంభించారు. ఇక్కడ అన్ని రకాల మోటారు వాహనాలకు ఇన్స్యూరెన్స్, డ్రైవింగ్ లైసెన్సులు, ట్యాక్సులు, పాన్ కార్డులు వంటి సేవలు అందుబాటులో ఉంటాయని వెంకటేష్ తెలిపారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు పలువురి ఎంపిక

ప్రజాశక్తి - మండపేట,రామచంద్రపురం, ఆత్రేయపురం

రాష్ట్ర స్థాయి ఎస్‌జిఎఫ్ ఆటల పోటీలకు ఏడిద రోడ్డులోని ఎస్‌విఎస్‌ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు. అండర్ 17 హేమర్‌త్రోకు సిహెచ్.రాజేష్, టెన్నికాయిట్‌కు సుంకర గోపికృష్ణ, బాల్ బ్యాడ్మింటన్‌కు షేక్ కాజాబాబా, అండర్ 14 టెన్నికాయిట్‌కు కె.చైతన్య, రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని హెచ్‌ఎం ఎల్.శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు సోమవారం వారిని అభినందించారు. డివైఇఒ పి.షాలెంరాజు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర స్థాయిలోనూ ఉత్తమ ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రవికుమార్, ఉపాధ్యాయులు ప్రసాద్, బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రామచంద్రపురం శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జాతీయ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్-14, 17 విభాగాల్లో నెట్‌బాల్‌కు వడ్డాది తేజస్వరూప్, కె.హర్షతేజ, వనుం దుర్గాప్రసాద్, బాస్కెట్‌బాల్‌లో కె.జోషిత్ ఎంపికయ్యారు. 200 మీటర్ల రన్నింగ్‌లో జి.విజయ్‌సీతారాం, 800 మీటర్లు, 400 మీటర్ల రన్నింగ్‌లో కె.రమేష్ ఎంపికయ్యారు. టిటిలో ఎమ్‌డి.గులాంమహ్మద్ ఎంపికయ్యారు. బాస్కెట్‌బాల్ బాలికల విభాగంలో డి.అపర్ణ, సిహెచ్.ఐశ్వర్యాంబిక ఎంపికయ్యారని హెచ్‌ఎం వై.సత్యనారాయణ, పీడీ బి.అప్పాజీ తెలిపారు.

కె.గంగవరం మండలం పామర్రు హైస్కూల్ విద్యార్థులు అండర్-17 స్థాయి షూటింగ్ పోటీలకు నలుగురు ఎన్నికయ్యారని హెచ్‌ఎం పి.శ్రీనివాస్ తెలిపారు. హేమలలిత, విజయలక్ష్మీదేవి, సృజన్‌కుమార్, ఎం.రాజు రాష్ట్ర స్థాయికి ఎంపికైన వారిలో ఉన్నారు. విద్యార్థులు, పీడి యువరాజారెడ్డిని సర్పంచ్ సూరిబాబు, పిఎంసి చైర్మన్ పట్టాభి, ఉపాధ్యాయులు అభినందించారు. రాష్ట్ర స్థాయి బాలికల సబ్ జూనియర్స్ వాలీబాల్ పోటీలకు మెర్లపాలెం జడ్‌పి ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి బి.దుర్గ ఎంపికైంది. ఈనెల 23 నుంచి విశాఖ జిల్లా యలమంచిలి జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటుందని హెచ్‌ఎం పి.కుమారి తెలిపారు.



రోడ్డు పనులను పరిశీలిస్తున్న వెంకన్నబాబు తదితరులు

రోడ్డు నిర్మాణంపై హర్షం

ప్రజాశక్తి - మండపేట

మండలంలోని కేశవరం గ్రామంలో రైల్వే గేటు నుంచి మెయిన్ రోడ్డు వరకు రోడ్డు నిర్మాణ పనులపై గ్రామస్తులు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం రోడ్డు పనులను వైసిపి రాష్ట్ర కార్యదర్శి దూలం వెంకన్నబాబు, ఆర్‌బికె మండల చైర్మన్ అన్నందేవుల చంద్రరావుతో కలిసి పరిశీలించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దూలం పద్మ ఆధ్వర్యంలో ఎంపీ చింత అనురాధను కలిసి సమస్యను వివరించామన్నారు. తమ అభ్యర్థన మేరకు రైల్వే శాఖ ఆధ్వర్యంలో రోడ్డు పనులు చేపట్టారన్నారు. వారి వెంట ఎంపిటిసి సభ్యులు అన్నందేవుల కృష్ణ, ఎంపిటిసి మాజీ సభ్యులు తుపాకుల ప్రసన్నకుమార్ తదితరులున్నారు.

జిల్లా వ్యాప్తంగా 108 ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి - మండపేట

సమస్యలు పరిష్కరించాలంటూ 108 ఉద్యోగులు జిల్లా వ్యాప్తంగా నల్ల రిబ్బన్లతో సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా 108 ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు బలరాం మాట్లాడారు. మూడు నెలలుగా వేతనాలందకపోవడంతో 108 ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలని, పని ఒత్తిడి తగ్గించాలని డిమాండ్ చేశారు. వివిధ కారణాలతో తొలగించిన ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలన్నారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు. ప్రభుత్వం చెల్లింపులతో నిమిత్తం లేకుండా ప్రతినెల ఒకటో తేదీ నాటికి ఉద్యోగులకు జీతాలు చెల్లించాలన్నారు. విద్యా అర్హతల నిమిత్తం వైద్య ఆరోగ్యశాఖలో కాంట్రాక్ట్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నియామకాల్లో అర్హులైన వారికి విద్యార్హత ప్రమాణాలు, సర్వీస్ ఆధారంగా వెయిటేజ్ మార్కులు కల్పించాలన్నారు.

కొనసాగుతున్న 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి'

ప్రజాశక్తి-రాజోలు, అంబాజీపేట, మండపేట

జిల్లా వ్యాప్తంగా టిడిపి ఆధ్వర్యంలో ఇందే ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం జరుగుతోంది. సోమవారం రాజోలు, తాటిపాక, మలికిపురం మండలాల్లో సోమవారం ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బోళ్ల వెంకటరమణ పాల్గొన్నారు. వైకాపా ప్రభుత్వం వ్యాపారస్తులను హింసపెడుతున్న విధానాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో అన్ని వర్గాలతోపాటు వ్యాపారస్తులు సర్వనాశనమై పోయారన్నారు. రాష్ట్రంలో అమ్ముతున్న ప్రతి వస్తువుపైనా జెట్యాక్స్ వసూలు చేస్తున్నారన్నారు. ధరల పెరుగుదలకు ఇదే కారణమన్నారు.



జడ్.మేడపాడులో మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ వేగుళ్ల

అంబాజీపేట మండలం నందంపూడిలో టిడిపి మండల అధ్యక్షులు కేతా అర్జునుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. టిడిపి పి.గన్నవరం నియోజకవర్గ కో కన్వీనర్ నామన రాంబాబు పాల్గొన్నారు. ఇంటింటా తిరుగూతూ వైసిపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు డొక్కా నాద్ బాబు, సీనియర్ నాయకులు వక్కలంక బుల్లియ్య, మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు దంతులూరు శ్రీను రాజు, గూడాల ఫణి, జిల్లా అధికార ప్రతినిధి దాసరి వీర వెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



రాజోలులో ఇదేం ఖర్మలో పాల్గొన్న బోళ్ల తదితరులు

మండపేట మండలంలోని జడ్.మేడపాడులో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం సోమవారం నాటికి 17వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ వేగుళ్ల జోగేశ్వరరావు మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వ హాయాంలో పేదల కోసం అమలు చేసిన పలుపథకాలను ఈ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఈదిపల్లి మంగరాజు, యరగతపు బాబ్జి, కంచర్ల చంద్రశేఖర్, పిల్లా తాతీలు, సంగిశెట్టి అమ్మన్న తదితర నాయకులు పాల్గొన్నారు..

కార్టూ'నిజం'



సంప్రదాయానికి ప్రతీకలు రంగవల్లులు


ప్రజాశక్తి - ఆలమూరు

రంగ వల్లులు సంప్రదాయానికి ప్రతీకలని ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, జడ్‌పిటిసి సభ్యులు తోరాటి సీతామహాలక్ష్మి, వైసిపి మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ నామాల శ్రీనివాస్ అన్నారు. సిఎం పుట్టిన రోజును పురస్కరించుకుని స్థానిక కళ్యాణ మండపం ఆవరణంలో రంగవల్లుల పోటీలు సోమవారం నిర్వహించారు. ఇందులో వివిధ శాఖలకు చెందిన మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ఈనెల 21న సిఎం పుట్టిన రోజు వేడుకల్లో బహుమతులు అందిస్తారని ఎంపిడిఒ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, అధికారులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

రామచంద్రపురం : భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టేది రంగవల్లు లేనని ఎంపిపి అంబటి భవాని అన్నారు. సోమవారం ద్రాక్షారామం, వేగాయమ్మపేట గ్రామాల్లో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ పుట్టినరోజు సందర్భంగా అన్ని పంచాయతీల్లోనూ రంగవల్లులు కార్యక్రమం నిర్వహించి విజేతలకు బహుమతులు పంపిణీ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొత్తపల్లి అరుణ, కార్యదర్శి సుబ్రహ్మణ్యం, మహిళలు పాల్గొన్నారు. కె.గంగవరం మండలం ఎర్ర పోతవరంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో విజేతలకు సర్పంచ్ పిల్లి రాంబాబు ఆధ్వర్యంలో బహుమతులు పంపిణీ చేశారు కార్యదర్శి రామాంజనేయులు పాల్గొన్నారు. సత్యవాడలో సర్పంచ్ కళావతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి గౌతమి తదితరులు పాల్గొన్నారు. జగన్నాయకులపాలెంలో జరిగిన ముగ్గుల పోటీల్లో సర్పంచ్ అనిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు అందించారు.



విజేతలకు బహుమతులు అందిస్తున్న ఎంపిపి భవాని



వెంకటాయపాలెంలో బహుమతులు అందిస్తు సర్పంచ్ సతీష్‌కుమారి

వెంకటాయపాలెంలో ముగ్గుల పోటీలు

రామచంద్రపురం మండలంలోని వెంకటాయపాలెం సచివాలయం వద్ద సర్పంచ్ యల్లమిల్లి సతీష్‌కుమారి ఆధ్వర్యంలో సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్ పుట్టినరోజును పురస్కరించుకుని ఈ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గులు పెట్టడం సంప్రదాయమన్నారు. దానిని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపిఐడిసి డైరెక్టర్ వాసంశెట్టి శ్యామ్, పంచాయతీ, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తగా ఎంపికైన వాలంటీర్లకు నియామక పత్రాలు అందజేశారు.

కైలాస భూమికి శంకుస్థాపన

ప్రజాశక్తి - రావులపాలెం

గౌతమి గోదావరి నదీ తీరాన రూ.8 కోట్లతో నిర్మించ తలపెట్టిన కైలాస భూమి పనులకు ప్రభుత్వ విప్ కొత్తపేట ఎంఎల్‌ఎ చిర్ల జగ్గిరెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జగ్గిరెడ్డి మాట్లాడుతూ దాతల సహకారంతో చేపడుతున్న ఈ కైలాస భూమి ఉభయ తెలుగు రాష్ట్రాలకే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. సిఆర్‌సి అధ్యక్షుడు తాడి నాగమోహనరెడ్డి ఆధ్వర్యంలో ఈ పనులకు ప్రభుత్వ పరంగా నిధులు సమకూర్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాడేపల్లి నాగమణి, ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, సిఆర్‌సి అధ్యక్షుడు తాడి నాగమోహనరెడ్డి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కర్రి నాగిరెడ్డి, జి.సత్య నారాయణరెడ్డి పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేయాలి

ప్రజాశక్తి - మామిడికుదురు

సచివాలయం ఉద్యోగులు అంకితభావంతో పనిచేస్తూ ప్రజల సమస్యలు పరిష్కరించాలని రాజోలు ఎంఎల్‌ఎ రాపాక వరప్రసాద్ అన్నారు. గెద్దాడలో నూతనంగా నిర్మించిన సచివాల భవనాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుబ్బల గీతా భవాని ఎంపిటిసి జవ్వాది పద్మావతి ఎంఎల్‌ఎకు బోన్సాయ్ మొక్కలను అందించారు. అనంతరం గడపగడపకూ కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కటకంశెట్టి ఆదిత్య, బొలిశెట్టి భగవాన్, రాష్ట్ర ఐటి విభాగం కార్యదర్శి సూరిశెట్టి బాబి, కుసుమ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



ఎంఎల్‌ఎకు మొక్కలు అందిస్తున్న ప్రజాప్రతినిధులు

సత్యనారాయణమూర్తికి పలువురి సంతాపం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురం ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన కేంద్రం వ్యవస్థాపకులు గొడవర్తి సత్యనారాయణమూర్తి మృతికి పలువురు సంతాంప తెలిపారు. సత్యనారాయణమూర్తి(89) సోమవారం వద్ధాప్యంతో మతి చెందారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు, కుమార్తె ఉన్నారు. గ్రామీణ ప్రాంతమైన కపిలేశ్వరపురంలో ఆయన వైద్య విజ్ఞాన కేంద్రాన్ని స్థాపించి ఎంతో మంది పేదలకు శస్త్ర చికిత్సలు అందిస్తూ ప్రజల ఆదరాభిమానాలను పొందారు. ఆయన మతి పట్ల సర్పంచ్ సాకా శ్రీనివాస్, పలువురు ప్రముఖులు, గామస్తులు, సంతాపం వ్యక్తం చేశారు.



ప్రచార ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా, జెసి ఇలాక్కియా, జిల్లా అధికారులు

గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ ప్రచార ఫ్లెక్సీ ఆవిష్కరణ

ప్రజాశక్తి – కాకినాడ

రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించాలనే లక్ష్యంతో 2023, మార్చి 3, 4 తేదీలలో విశాఖపట్నంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్-2023కు సంబంధించిన ప్రచార ఫ్లెక్సీని సోమ వారం కలెక్టరేట్ వివేకానందహాల్లో జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, జెసి ఎస్.ఇలక్కియ, డిఆర్ఓ కె.శ్రీధర్‌రెడ్డి, జెడ్‌పి సిఇఓ ఎన్‌వివి సత్య నారా యణ తదితరులు ఆవిష్కరించారు.

23న మంత్రి జోగి రమేష్ రాక

- 21న వందురూలో సామూహిక శంకుస్థాపనలు

ప్రజాశక్తి – కాకినాడ కార్పొరేషన్

కాకినాడ సిటీ నియోజకవర్గ గృహ నిర్మాణ లబ్ధిదారులకు కేటాయించిన కొమరగిరి లేఔట్ ప్రగతిని పరిశీలించేందుకు గృహ నిర్మాణశాఖా మంత్రి జోగి రమేష్ ఈనెల 23వ తేదీన ఇక్కడకు రానున్నారని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ కె.రమేష్ చెప్పారు. సోమవారం ఆయన కాకినాడ సిటీ నియోజకవర్గ గృహనిర్మాణ ప్రగతిపై అదనపు కమిషనర్ సిహెచ్ నాగనరసింహారావుతో కలిసి ప్రత్యేకాధికారులు, గృహ నిర్మాణాలు, మెప్మా సిబ్బంది, కాంట్రాక్టర్లతో సమీక్షించారు. కొమరగిరి లేఅవుట్‌లో దాదాపు 8 నుంచి 9వేల మంది ఇళ్ల నిర్మాణాలను ఇక్కడికి ముందుకు వచ్చారన్నారు. ఇక్కడి నిర్మాణ ప్రగతిని పరిశీలించేందుకు మంత్రి పర్యటన ఖరారైందన్నారు. ఈ నెల 21వ తేదీన కాకినాడ రూరల్ నియోజకవర్గానికి సంబంధించి కార్పొరేషన్‌లోని 1,2,3, డివిజన్ల లబ్ధిదారులకు వందురులో కేటాయించిన స్థలాల్లో సామూహిక శంకుస్థాపనలు జరుగుతాయన్నారు. గృహనిర్మాణ లబ్ధిదారులంతా స్వయం సహాయక సంఘాల సభ్యులుగా ఉండాలని కమిషనర్ కోరారు. వీరందరికీ రూ.35వేల బ్యాంకు లింకేజీ కల్పిస్తున్నామని, ఆ సొమ్ముతో నిర్మాణాన్ని ప్రారంభించిన అనంతరం ప్రభుత్వ ద్వారా సమకూరే రూ.1.80లక్షలతో నిర్మాణాన్ని వేగవంతం చేసుకోవాలన్నారు.

తప్పుడు రాతలపై జమ్మలమడక ఆగ్రహం

ప్రజాశక్తి – కాకినాడ రూరల్

రాష్ట్రంలో ముఖ్యమంత్రి చేస్తున్న సంక్షేమం, అభివృద్ధిపై బురద జల్లటమే పనిగా చంద్రబాబు, తన అనుకూల మీడియాతో తప్పుడు రాతలు రాయిస్తున్నారని రాష్ట్ర వైసిపి మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి జమ్మలమడక నాగమణి ఆగ్రహం వ్యక్తం చేశారు. నిషేధిత భూములంటే ప్రభుత్వ భూములని, వాటిపై సంరక్షణ, వాటి ద్వారా అభివృద్ధి కూడా చేయటం ప్రభుత్వ విధానాలలో భాగమన్నారు. రాష్ట్రానికి చెందిన భూములు తాకట్టు పెట్టి పోర్టులు అభివృద్ధి చేయటంలో వీరికి కనబడ్డ తప్పు ఏమిటో అర్థం కావడం లేదన్నారు. గతంలో చంద్రబాబు మాదిరిగా రాజధాని నిర్మాణం అంటూ మూడు మూడు వేల ఎకరాల ప్రైవేట్ భూమిని సేకరించి రైతులకు కేవలం బాండ్ల జిరాక్సు ఇచ్చి సదరు భూములపై వేల కోట్ల రూపాయలు అప్పులు చేసి నేటి వరకు లెక్కలు చెప్పలేని చంద్రబాబు నేడు జగన్ పై బురద జల్లే ప్రయత్నాల్లు చేస్తున్నారన్నారు. నాడు చంద్రబాబు చేసిన వేల కోట్ల భూముల అవినీతిపై ఏనాడూ రాయలేని, ఇక్కడ చంద్రబాబు రాయిస్తే మాత్రం కథనాలు వల్లె వేస్తున్నారన్నారు. ఆరోపణలు, తప్పుడు కథనాలు వలన ప్రయోజనం లేదన్నది ప్రజలు అంతా చూస్తున్నారని ఆమె హితవు పలికారు.

అంబేద్కర్ విగ్రహ సమస్య పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి – తాళ్లరేవు

తాళ్లరేవు మండలం సుంకరపాలెం పంచాయతీ సాయి చంద్ర కాలనీలో అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని కాలనీవాసులు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చేస్తున్న రిలే దీక్షలపై అధికారులు స్పందించారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులను అధికారులతో తహశీల్దార్ కార్యాలయంలో తాళ్లరేవు తహశీల్దార్ పోతురాజు ఆధ్వర్యంలో సోమవారం ఆందోళనకారులతో అధికారులు చర్చలు జరిపారు. అనంతరం తహశీల్దార్ విలేకరులతో మాట్లాడారు. సుంకరపాలెం పంచాయతీ మాగాపు సూరిబాబు కి చెందిన ఓనర్ షిప్ పట్టా స్థలంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశారని, అయినప్పటికీ ఆ స్థలం విగ్రహా నికి కేటాయించి పట్టాదారులకు సామాజిక స్థలంలో వేరొక చోట పట్టా ఇవ్వడానికి ఆందోళనకారులతో చర్చించినట్లు తెలిపారు. అయితే సామాజిక స్థలంలో పట్టా ఇవ్వడానికి ఆందోళనకారులు అంగీకరించలేదని, సమస్యను పరిష్కరించడానికి తీవ్ర ప్రయత్నం చేస్తున్నా మని తెలిపారు. ఈ చర్చల్లో ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ టేకుమూడి ఈశ్వరరావు, సుంకరపాలెం సర్పంచ్ టిల్లపూడి నాగేశ్వరరావు, సాయి చంద్ర కాలనీ నాయకులు, కాకినాడ రూరల్ సీ.ఐ. శ్రీనివాస్, కోరంగి ఎస్ఐ శ్రీనివాస్ కుమార్, పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి పాల్గొన్నారు.



ఎంఎల్‌ఎను కలిసిన జడ్‌పి హైస్కూల్ పూర్వ విద్యార్థులు

మా ఆట స్థలం మాకు ఇప్పించండి

- ఎంఎల్‌ఎకు విద్యార్థుల వినతి

ప్రజాశక్తి -యు. కొత్తపల్లి

సోమవారం పలు కార్యక్రమాలకు ఉప్పాడ విచ్చేసిన ఎంఎల్‌ఎ పెండెం దొరబాబును స్థానిక జడ్‌పి హైస్కూల్ వద్ద నిలుపుదల చేసి హెటల్ మేనేజ్‌మెంట్ కళాశాల పేరుతో పాఠశాల ఆట స్థలంలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టవద్దంటూ విద్యార్థులు, పూర్వ విద్యార్థులు వినతి పత్రం అందజేసి కోరారు. దీనిపై స్పందించిన ఎంఎల్‌ఎ సంబంధిత అధికారులతో మాట్లాడి పాఠశాల ఆట స్థలంలో ఎటువంటి నిర్మాణాలు చేపట్ట వద్దంటూ అధికారులకు తెలిపారు. ఎంఎల్‌ఎను కలిసిన వారిలో వైస్ ఎంపిపి మాదిరెడ్డి దొరబాబు, ఉప్పాడ సర్పంచ్ ఉమ్మిడి మేరీ జాన్, నక్కా మణికంఠ, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక కృషి

ప్రజాశక్తి – ఏలేశ్వరం

నియోజకవర్గంలో మౌలిక వసతులు కల్పనకు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు ప్రత్తిపాడు ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ అన్నారు. ఏలేశ్వరం మెయిన్ రోడ్డుకు ఇరువైపులా నూతనంగా రూ.రెండు కోట్లతో నిర్మించనున్న మాస్టర్ డ్రైనేజ్ పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో చైర్ పర్సన్ అలమండ సత్యవతి, జడ్‌పిటిసి మాజీ సభ్యులు శిడగం వెంకటేశ్వరరావు, వార్డు కౌన్సిలర్లు బదిరెడ్డి గోవిందబాబు, బొదిరెడ్డి గోపి, తొండారపు రాంబాబు, సామంతుల సూర్య కుమార్, సుంకర రాంబాబు, యండగండి నాగబాబు, కోనాల వెంకటరమణ, కమిషనర్ కె.శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

డ్రైనేజీల్లో చెత్త వేయొద్దు

ప్రజాశక్తి – కాకినాడ కార్పొరేషన్

పారిశుధ్య పనుల తనిఖీల్లో భాగంగా సోమవారం ఎడిసి సిహెచ్ నాగనరసింహారావు 9వ సర్కిల్‌లోని సాంబమూర్తి నగర్ 2,3 వీధుల్లో పర్యటించారు. చెత్తను రోడ్ల పైనా, డ్రైనుల్లోను వేయవద్దని కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సిహెచ్ నాగనరసింహారావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఏడీసీ మాట్లాడుతూ ఇళ్లల్లోని చెత్తను రోడ్లు, డ్రైనుల్లో వేయకుండా శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, పారిశుధ్య కార్మికులు, వాలంటీర్లు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నగరపాలకసంస్థ అందిస్తోన్న మెరుగైన సేవలను దృష్టిలో ఉంచుకుని ప్రతీ ఇంటి యజమాని నిర్దేశించిన యూజర్‌చార్జీని చెల్లించాలని ఏడీసీ కోరారు. ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ కుడుపూడి సత్యనారాయణ, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

కాకినాడ వైసిపి కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి – కాకినాడ కార్పొరేషన్

కాకినాడ సిటీ వైసిపి కార్యాలయాన్ని కాకినాడ ఎంఎల్‌ఎ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి ప్రారంభించారు. బాలా త్రిపుర సుందరి ఆలయ సమీపంలో ఉన్న భవనంలో కాకినాడ సిటీ నియోజకవర్గ సంబంధిత కార్యకలాపాల మాత్రమే నిర్వహించేలా వైసిపి కార్యాలయ నియామకం సందర్భంగా నగర అధ్యక్షులుగా మాజీ మేయర్ సుంకర శివ ప్రసన్నను నియామకంతో ఈ కార్యాలయం లో ఉన్న రెండూ అంతస్తులు సిటీ పార్టీకి కేటాయించినట్టు తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ద్వారంపూడి వీరభద్రరెడ్డి మాజీ మేయర్ సుంకర శివప్రసన్నాసాగర్ దంపతులు మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు అనంతరం జనసేన పార్టీ నుండి వైకాపా గూటికి చేరిన కృష్ణ ప్రియకు ద్వారంపూడి వైసిపి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

ట్రాఫిక్ కోన్ ఎగిరిపడి.. ఢీకొన్న కారులు

హైవే సిబ్బంది పర్యవేక్షణా లోపం వల్ల ప్రమాదాలు

ప్రజాశక్తి – గండేపల్లి

గండేపల్లి హైవైలో ప్రతిరోజు ఏదో ఒక చోట రోడ్డు పనులు చేస్తున్నారంటూ, రహదారిపై వాహనదారులకు ఇండికేటర్లుగా పెడుతున్న ప్లాస్టిక్ ట్రాఫిక్ కోన్‌లు ఏర్పాటుచేస్తున్నారు. దీంతో ట్రాఫిక్ అంతరాయంతో పాటు, పలు ప్రమాదాలు జరిగి ఎంతోమంది క్షతగాత్రులయి ఆస్పత్రుల పాలవుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామ శివారు జాతీయ రహదారిపై పెట్టిన ట్రాఫిక్ కోన్‌ల వల్ల ప్రమాదం జరిగింది.

స్థానికుల తెలిపిన వివరాలు మేరకు రోడ్డుపై పెట్టిన ప్లాస్టిక్ ట్రాఫిక్ కోన్ బరువులేక పోవడంతో ఒక్కసారిగా గాలిలోకి ఎగిరి రోడ్డుకు అడ్డంగా పడడంతో... రాజమండ్రి వైపు వెళుతున్న కారు సడన్ బ్రేక్ వేయడంతో వెనుక నుంచి వస్తున్న మూడు కార్లు ఒకదానికి ఒకటి వెనుక నుంచి ఢీకొన్నాయి. అయితే డ్రైవర్ కారును వెంటనే అదుపు చేయడంతో కారులో ఉన్నవారికి స్వల్ప గాయాలతో పెను ప్రమాదం తప్పింది. లేక పోయిన ట్లయితే ప్రాణనష్టం జరిగేదని స్థానికులు, వాహనదారులు తెలిపారు. జాతీయ రహదారిపై ప్రతిరోజు ఏదో ఒకచోట జాతీయ రహదారిపై మరమ్మ తుల పేరుతో కిలో మీటరు మేర రోడ్డు మధ్యలో గాలికి నిలువలేని ట్రాఫిక్ కోన్‌లను ఏర్పాటు చేస్తున్నారు. అయితే హైవే అధికారుల పర్య వేక్షణాలోపం వల్ల ఇటువంటి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నా యని వాహన దారులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు ట్రాఫిక్ కోన్‌ల ఏర్పాటులో గాలికి తట్టుకుని నిలబడేలా తగు చర్యలు తీసుకుని, పనిచేసే ప్రదేశం మేర మాత్రమే ఏర్పాటు చేసి ప్రమాదాలకు తావివ్వకుండా చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.



ప్రమాదానికి గురైన కారు



బంగారు కృష్ణ పరామర్శిస్తున్న సుభాష్ చంద్రబోస్,దొరబాబు

బంగారు కృష్ణకు బోస్,దొరబాబుల పరామర్శ

ప్రజాశక్తి – పెద్దాపురం

ఇటీవల అనారోగ్యానికి గురై కోలుకున్న పెద్దాపురం మాజీ జడ్పిటిసి బంగారు కష్ణను జీ.రాగంపేటలోని ఆయన స్వగహంలో సోమవారం ఉభయ గోదావరి జిల్లాల రీజియన్ కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబులు పరామర్శించారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి గవరసాన సూరిబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, ఏఎంసీ వైస్ చైర్మన్ బండారు వీరబాబు, మున్సిపల్ కౌన్సిలర్ ఆరేళ్ల వీర రాఘవ,సంతోష్ రాజు,పలువురు ప్రజా ప్రతినిధులు,వైసిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చెక్కు అందజేత

ప్రజాశక్తి – కాకినాడ కార్పొరేషన్

విధులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కాకినాడ జిల్లా పోలీస్ కానిస్టేబుల్ ఎం.సతీష్‌కుమార్ సతీ మణికి సోమవారం జిల్లా ఎస్‌పి ఎం.రవీంద్రనాథ్ బాబు రూ.21,15,000 గ్రూప్ పర్సనల్ యాక్సిడెంట్ ఇన్స్యూరెన్స్ చెక్కు ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా అందజేయవలసిన అన్ని సదుపాయాలు అందేలా కృషి చేస్తామని, ఏ విధమైన సహాయం కావలసి ఉన్న పోలీస్ అధికారులుగా తెలియచేస్తే సమస్య పరి ష్కారానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఆయనతో పాటు అడిషనల్ ఎస్.పి. (అడ్మిన్) పి. శ్రీనివాస్ ఇతర అధికారులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు

ప్రజాశక్తి – తాళ్లరేవు

తాళ్ళరేవు మండలం జై భీమ్ పేట సమీపంలో జాతీయ రహదారి 216 పై జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురుకి తీవ్ర గాయాలయ్యాయి. కోరంగి ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు ద్విచక్ర వాహనంపై గన్నవరం వెళుతుండగా యానం నుంచి కాకినాడ ద్విచక్ర వాహనంపై వెళుతున్న యువకులు రాంగ్ రూట్లో వచ్చి ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగినట్లు కోరంగి పోలీసులు తెలిపారు. ప్రమాదంలో ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన కోటి రామప్రసాద్, మోర్త రాము, ఇందుర్తి హర్షవర్ధన్‌లకు, కాకినాడ వైపు వెళుతున్న సంతోష్‌కు తీవ్ర గాయాల య్యాయి. పోలీసులు స్థానికుల సహా యంతో వారిని 108లో కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు. కోరంగి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జె-ట్యాక్స్‌తో ప్రజల శ్రమ దోపిడీ

ప్రజాశక్తి – కాకినాడ కార్పొరేషన్

జె-టాక్స్‌లతో రాష్ట్ర ప్రజల శ్రమను వైసిపి ప్రభుత్వం జగన్ రెడ్డి దోచుకుం టున్నారని కాకినాడ సిటీ వనమాడి కొండబాబు విమర్శించారు. ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా సోమవారం 9వ డివిజన్‌లో పర్యటించి వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై స్థానిక ప్రజలకు కరపత్రాన్ని అందించి ధరలతో ప్రజలు, వ్యాపారస్తులు కుదేలయ్యారని, రాష్ట్రంలో ఏమి కొనాలన్నా, ఏ వ్యాపారం చేయాలన్న ముందు జె-టాక్స్ కట్టవలసిన పరిస్థితి దాపురించిందని, దాని వల్ల వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని వివరించారు. కార్యక్ర మంలో వాసంశెట్టి చిట్టప్ప, తంగినబోయిన రాముడు, వడ్డకాసుల దోనాద్రి అబ్రహం, సీకోటి అప్పలకొండ, అంబటి చిన్న, వానపల్లి పోలీస్, రాయుడు సింహాచలం, అనుసూరి సుబ్బారావు, అనసూరి చిన్న, సత్తిబాబు, గుబ్బల దుర్గారావు, మళ్ళీ రాజు, కట్టా సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

భవిత సెంటర్‌లో అధికారుల తనిఖీలు

ప్రజాశక్తి- రౌతులపూడి

రౌతులపూడిలో భవిత సెంటర్‌ను సిఎంఓ, ఐఇ కోఆర్డినేటర్ చామంతి నాగేశ్వరరావు సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అనంతరం జడ్‌పి ఉన్నత పాఠశాలను పరిశీలించారు మండల వనరుల కేంద్రంలో జగనన్న విద్యా కానుక కిట్లు విద్యాశాఖ రికార్డులను పరిశీలించి, సంతప్తి వక్తం చేశారు.

నేరాలు ఘోరాలు

ప్రియునిపై బ్లేడుతో దాడి

రాజోలు : ప్రియునిపై బ్లేడుతో వివా హిత దాడి చేసిన సంఘటన తాటిపాకలో ఆలస్యంగా వెలుగు చూసింది. మలికి పురం మండలం గూడపల్లికి చెందిన కటికిరెడ్డి కృష్ణగణేష్ తాటిపాక చెందిన వివాహితతో కొంతకాలంగా వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడు. ఈ నెల 17న రాత్రి సమయంలో భర్త ఇంటి వద్ద లేకపోవడంతో ప్రియుడు కృష్ణను ఇంటికి పిలిచింది. తనతోనే కాక మరికొంత మంది మహిళలతో సంబంధం ఉందనే అనుమానంతో కృష్ణతో గొడవకు దిగింది. బ్లేడుతో కష్ణ మర్మాంగాన్ని కోసేసింది. బాధితుడు ప్రస్తుతం అమలాపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. బాధితుని ఫిర్యాదుతో రాజోలు పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితురాలిపై 326 సెక్షన్ కింద కేసు నమోదు చేశా మని ఎస్ఐ గణేశ్వరరావు తెలిపారు.

ట్రాక్టర్ తిరగబడి డ్రైవర్ మృతి

కాట్రేనికోన : కాట్రేనికోన పంచాయతీ పరిధిలోని వెంకమ్మ చెరువు సమీపంలో సోమవారం వరి చేలో దమ్ము చేస్తుండగా ట్రాక్టర్ తిరగబడి ఉప్పుడికి చెందిన డ్రైవర్ రంబాల సురేష్ (22) మృతి చెందాడు. ట్రాక్టర్ తిరగబడి దాని కింద సురేష్ ఇరుక్కుపోవడంతో స్థానికులు జెసిబి రప్పించి ట్రాక్టర్‌ను పక్కకు తొలగించారు. అయితే అప్పటికే ఊపిరి ఆడక పోవడంతో సురేష్ మతి చెందినట్లు స్థానికులు చెబుతున్నారు.

25 కేజీల గంజాయి స్వాధీనం

ధవళేశ్వరం : 25 కేజీల గంజాయిని ధవళేశ్వరం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బాయ్స్ హైస్కూల్ దగ్గర ఉన్న పాత ఇంటిలో 25 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఆరుగురు నిందితులను అరెస్టు చేసినట్టు ఎస్ఐ కేశవరావు తెలిపారు.

నగదు, బంగారం చోరీ

ప్రజాశక్తి-ఐ.పోలవరం

మహిళపై దాడి చేసి నగదు, బంగారం చోరీ చేసిన సంఘటన సోమవారం కొమరగిరిలో చోటు చేసుకుంది. కొమరగిరి పంచాయతీ పరిధిలోనితాటాకింటిలో ఒంటరిగా జీవిస్తున్న గాది మంగాదేవిపై ఆదివారం రాత్రి ఒంటి గంట సమయంలో ఒక వ్యక్తి దాడి చేశారు. ఆమెను తీవ్రంగా గాయపర్చి బీరువాలో ఉన్న రూ.15 వేలు నగదు, బంగారం అపహరించుకు పోయాడు. ఉదయాన్నే ఆమె మేనల్లుడు ఆకుల శ్రీను ఆమె ఇంటికి వచ్చే సరికి గాయాలతో ఉండటంతో వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

ప్రజాశక్తి – ఉండ్రాజవరం

పాఠశాల స్థాయిలో విద్యార్థులు క్రీడలలో పతకాలను సాధిస్తూ మరింత కషితో ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు సూచించారు. బుధవారం సిఎం జగన్ పుట్టినరోజును పురస్కరించుకుని సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన క్రీడలల్లో విజేతలకు ఆయన బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మెండే వెంకట్రావు, వైస్ ఎంపిపి నరహరశెట్టి సరోజ, పంచాయితీ వార్డు సభ్యులు పేరెంట్స్ కమిటీ చైర్మన్ కరెళ్ల సోమేశ్వరరావు, నాయకులు దొనేపూడి సుధాకర్, పాఠశాల హెచ్ఎం విశ్వప్రసాద్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు బడ్జెట్ అంచనాలు

ప్రజాశక్తి – సీతానగరం

సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ రమేష్ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుర్రాల జ్యోత్స్న అధ్యక్షతన అభివృద్ధి పనులకు సంబంధించి ప్రజాధనం సమర్థ వినియోగానికి 2022-2023 సంవత్సరానికి బడ్జెట్ అంచనాలు, 2023-2024 సంవత్సరానికి సవరించిన బడ్జెట్ అంచనాలు ప్రవేశపెట్టారు. పంచాయతీరాజ్ సంస్థల్లో నూతన నియమాలు అనుసరించి రెవిన్యూ, క్యాపిటల్ రాబడులు, అప్పులు, అడ్వాన్స్ లు, వ్యయాలకు సంబంధించిన లెక్కలు, వ్యయ రాబడులకు సంబంధించి డిపాజిట్లు, సివిల్ అడ్వాన్స్‌లు, వార్షిక రాబడుల ప్రకారం అన్ని పద్దులూ కలిపి రూ.13.79 కోట్ల అంచనా వ్యయం చూపారు.

సిఐటియు మండల కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి – ఉండ్రాజవరం

రాష్ట్రంలో కనీస వేతనాల బోర్డును వెంటనే ప్రభుత్వం ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా నాయకులు కె.సుందర బాబు డిమాండ్ చేశారు. సోమవారం సిఐటియు మండల మహాసభలో ఆయన మాట్లాడారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలన్నారు. అనంతరం సిఐటియు మండలం కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా వీరవల్లి వెంకట సుబ్బారావు, కార్యదర్శిగా అబ్బు వెంకటేశ్వరరావు, ఎస్.రంగనాయకమ్మ, మానే జానకి, కె.త్యాగలక్ష్మి, పి.విజయలక్ష్మి, ఇర్రి సుబ్బారావు, మారిశెట్టి నాగేశ్వరరావు, ఎస్‌కె.వలి కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తూరుగోపు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పిహెచ్‌సిలో పండ్లు పంపిణీ

ప్రజాశక్తి-పెరవలి

ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మూడు రోజుల కార్యక్రమాల్లో భాగంగా సోమవారం స్థానిక పిహెచ్‌సిలోని గర్భిణులు, రోగులకు ఎంపిపి కె.సీతారామ్ ప్రసాద్ ఆధ్వర్యాన పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వీరమల్లు సత్యనారాయణ, పంపన అంజి, సన్నీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

ప్రజాశక్తి-గోపాలపురం

సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని ఎంపిపి ఉండవల్లి సత్యనారాయణ, సొసైటీ అధ్యక్షులు కూసం రామ్మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక పెద్దగూడెంలో రూ.10 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ పైడి శిరీష ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన హామీల ప్రకారం రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తూ ప్రజల సౌలభ్యం కోసం గ్రామస్థాయిలోనే పరిపాలన అభివృద్ధి చేసేందుకు సచివాలయ వ్యవస్థ ఏర్పాటు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది ద్వారా ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అందించే అన్ని రకాల పనులు గ్రామస్థాయిలోనే అమలు జరగడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ ముల్లంగి శ్యామ్ సుందర్ రెడ్డి, వైస్ ఎంపిపి వెంకటేశ్వరమ్మ, వింత ప్రసాద్‌రెడ్డి, దాసరి కుటుంబరావు, ఎంపిటిసి వార సంగీత, రాష్ట్ర స్పోర్ట్స్ డైరెక్టర్ కప్పల వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ తవ్వకాలపై నిరసన

ప్రజాశక్తి – ఆత్రేయపురం

మండలంలోని మర్లపాలెంలో ఇసుక అక్రమ తవ్వకాలను అరికట్టాలని సర్పంచ్ శ్రీరామచంద్రమూర్తి మండల సమావేశంలో కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. సోమవారం ఆత్రేయపురం మండల పరిషత్ సమావేశం ఎంపిపి కుండా అన్నపూర్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఎంపిడిఒ నాతి బుజ్జి 2023-24 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు మండలంలో విద్యుత్ సమస్యలను అధికారులు పట్టించుకోవట్లేదన్నారు. తరచూ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్పందించట్లేదని సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు మాట్లాడుతూ గోదావరి వరదలకు పులిదిండి గ్రామ పరిధిలో 200 ఎకరాల వరకు పంట పొలాలు నదిలో కలిసిపోయాయన్నారు. ఎన్నిసార్లు అధికారుల చుట్టూ తిరిగినా పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. ఈ సమావేశంలో జడ్‌పిటిసి సభ్యులు బోనం సాయిబాబా, ఎంపిడిఒ నాతి బుజ్జి, తహశీల్దార్ డివిఎన్.అరుణ్‌కుమార్, వివిధ గ్రామాల సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

కార్పొరేషన్‌లో 23 అర్జీల స్వీకరణ

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

స్పందన సందర్భంగా సోమవారం 23 అర్జీలు ప్రజల నుంచి వచ్చాయని మున్సిపల్ కమిషనర్ కె.దినేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో అదనపు డిప్యూటీ కమిషనర్ పిఎం సత్యవేణి, సిపి జె.సూరజ్‌కుమార్, ఎస్ఇ జి.పాండురంగారావు, ఇతర అధికారులు, సచివాలయ సిబ్బందితో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం కమిషనర్ కె.దినేష్ కుమార్ అధికారులు సచివాలయ సిబ్బందితో సమీక్ష చేశారు. ఆయుష్మాన్ భవ డిజిటలైజేషన్, ప్రణాళిక విభాగం మార్గదర్శకాల అమలులో నూరు శాతం లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

ప్రజాశక్తి – కపిలేశ్వరపురం

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు అన్నారు. అంగరలో సోమవారం నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటా పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. గ్రామంలో మహిళలు హారతులతో ఎంఎల్‌సికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు ఎం.సత్యవేణి, జడ్‌పిటిసి పి.వీరవెంకట సూర్యనారాయణ, సర్పంచ్ వాసా కోటేశ్వరరావు, పాల్గొన్నారు.

ప్రజలకు చేరువగా 'ఫ్యామిలీ ఫిజీషియన్'

అమలాపురం రూరల్ : ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని ప్రజలకు మరింత చేరువ చేయాలని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కుడుపూడి భాగ్యలక్ష్మి అన్నారు. పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యులు పందిరి శ్రీహరి రామ్‌గోపాల్, ఆసుపత్రి అభివద్ధి కమిటీ సభ్యులు కామనగరువు గ్రామ సర్పంచ్ నక్క అరుణకుమారి, ఎంపిడిఒ కెవి. ప్రసాద్, వైద్యాధికారులు ఎం.శాంతిలక్ష్మి, వెన్నెల సాహితి పాల్గొన్నారు.

కుట్టు మిషన్ కేంద్రం ప్రారంభం

మండపేట : స్థానిక 27వ వార్డు మసీదులో జమతే ఇస్లామి హింద్ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ కేంద్రాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడారు. మహిళలకు, యువతులకు ఉచితంగా కుట్టులో శిక్షణ ఇస్తారన్నారు. ఇది మహిళల ఆర్థిక పురోగతికి దోహద పడుతుందన్నారు. కరోన సమయంలో జమతే ఇస్లామి హింద్ విభాగం వారు చేసిన సేవ కార్యక్రమాలు ప్రసంశనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు అమలదాసు లక్ష్మీ ,నీలం దుర్గ, జమతే ఇస్లామి హింద్ మహిళా విభాగం సభ్యులు,సానిటరీ ఇన్స్పెక్టర్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ పనుల పరిశీలన

రాజమహేంద్రవరం : ప్రజలు సమస్యలను పరిష్కరించడమే టిడిపి ధ్యేయమని రాజమహేంద్రవరం సిటీ ఎంఎల్‌ఎ ఆదిరెడ్డి భవాని శ్రీనివాస్ అన్నారు. స్థానిక 36వ డివిజన్ రామచంద్రరావు పేటలోని చెరుకూరి స్వర్ణాంజలి రోడ్డులో జరుగుతున్న కల్వర్టు అభివృద్ధి పనులను టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్, స్థానిక పార్టీ నాయకులతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగర పాలక సంస్థ గత పాలక మండలి తీర్మానం చేయగా ఇప్పటికి ఈ డ్రైనేజీ నిర్మాణం చేపట్టారన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో తప్పితే జగన్ పాలనలో అభివృద్ధి శూన్యమన్నారు.